GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

పాఠకులకు, ప్రకటన కర్తలకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు రాజకీయ పార్టీల కార్యకర్తలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కళాకారులకు, బంధుమిత్రులకు, మరియు శ్రేయోభిలాషులకు

వినాయక చవితి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా శనివారం కార్యాలయానికి సెలవు.

పత్రిక సోమవారం పున:దర్శనం

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

కుటుంబం

సంపుటి : 7 | సంచిక : 8 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 07-09-2024 | పేజీలు : 3

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా

మహేశ్ కుమార్ గౌడ్

టీ మీడియా,సెప్టెంబర్ 6, హైదరాబాద్ :

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగిన సంగతి తెలిసిందే. 2023లో పీసీసీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా పని చేశారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు మహేశ్ కుమార్ గౌడ్. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూడా కొనసాగుతున్నారు. ఇక పీసీసీ అధ్యక్ష పదవికి మధుయాష్కీ గౌడ్, జీవన్ రెడ్డి, జగ్గా రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అద్దంకి దయాకర్ పోటీ పడ్డారు. కానీ చివరకు రేవంత్‌కు అత్యంత సన్నిహితుడైన మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ పీఠం వరించింది. పీసీసీ అధ్యక్షుడు ఎవరనే కసరత్తు రెండు వారాల క్రితమే పూర్తయినప్పటికీ.. కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా నేడు ప్రకటించింది.

రాజకీయ నేపథ్యం.

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లాలోని భింగల్ మండలం, రహత్‌నగర్‌లో జన్మించారు. గిరిరాజ్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. మహేష్ కుమార్ గౌడ్ గిరిరాజ్ కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు. ఆ తరువాత 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్న వయస్సులోనే పోటీ చేసి ఓటమి పాలయ్యారు. మహేష్ కుమార్ 2013 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పని చేశాడు.మహేష్ కుమార్ 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్య ర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేసి 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించిన ఆ ఎన్నికల్లో ఆ స్థానాన్ని అధిష్ఠానం మైనార్టీలకు కేటాయించడంతో ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు. మహేష్ కుమార్ 2018 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా నియమితులయ్యారు.2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలోప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ-పీసీసీ) ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ 2023లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేయాలనీ భావించిన ఆ నియోజకవర్గం నుండి మాజీ మంత్రి షబ్బీర్ అలీని ఎ ా లీ ట అభ్యర్థిగా నిలపడంతో ఆయన పోటీ నుంచి తప్పుకోగా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 2024 జనవరి 29న తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో రెండు స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఆయన పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. ఎమ్మెల్సీ పదవికి ఇతర పార్టీల నుండి ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో మహేష్ కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 31న తెలంగాణ శాసనమండలి సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు మహేశ్ కుమార్ గౌడ్.

తగ్గేది లేదంతే

టి మీడియా, సెప్టెంబర్ 6, విజయవాడ:

ఏడు పదుల వయసులోనూ విరుచుకుపడ్డ మొదటి రోజు నుంచి ఇవాల్టి దాకా, ఐదు రోజులుగా అదే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు చంద్రబాబు. ఐదో రోజు కూడా ఫుల్ బిజీగా సీఎం చంద్రబాబు గడిపారు. వరద తగ్గేవరకూ ఉంటా%% సాయం అందించే వెళ్తా అంటున్నారు చంద్రబాబు. పారిశుద్ధ్య పనులపై అధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ క్లీనింగ్ షురూ చేసి%%విజయవాడను మళ్లీ అతి త్వరలోనే పట్టాలెక్కించడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇక కలెక్టరేట్‌లో దాతల నుంచి విరాళాలు స్వీకరించడం%%ఇలా ఒక్కటేంటి బిజీ షెడ్యూల్‌తో క్షణం తీరికలేకుండా గడుపుతున్నారు బాబు.అధికారులతో సమావేశాల అనంతరం బుడమేరు ముంపు ప్రాంతంలో పర్యటించారు చంద్రబాబు. పంటు సాయంతో బుడమేరు ప్రాంతాన్ని పరిశీలించారు. గండ్లు పడిన ప్రాంతాల్లో మరమ్మతు పనులపై ఆరా తీశారు. పలువురు స్థానికులతోనూ మాట్లాడి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా ఇచ్చారు. ఆ తర్వాత మధురానగర్ వెళ్లారు చంద్రబాబు. మధురానగర్ బ్రిడ్జి దగ్గర ముంపు ప్రాంతాలను స్వయంగా చూశారు. అక్కడి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేస్తున్నామని%% వీలైనంత త్వరగా విజయవాడను యథాస్థితికి తీసుకొస్తామని వారిలో భరోసా నింపారు.చంద్రబాబు మధురానగర్‌లోని ముంపు ప్రాంతాల్ని పరిశీలిస్తుండగా%%అక్కడ కాసేపు ఊపిరి బిగబట్టే సీన్ చోటుచేసుకుంది. చంద్రబాబు బ్రిడ్జ్ మీద ఉండగానే%% ట్రాక్‌పైకొచ్చింది ట్రైను. వెంటనే అప్రమత్తమైన అధికారులు%% చంద్రబాబును అలర్ట్ చేశారు. దీంతో ట్రాక్‌పై ఉన్న ఫుట్‌పాత్‌పై.. ట్రైన్ వెళ్లే వరకు ఇరుక్కుని నిల్చున్నారు చంద్రబాబు. అయితే%% ఎవరికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికీ%% ట్రైన్ ఒక్కసారిగా రావడంతో కొన్ని క్షణాలపాటు అందరిలో టెన్షన్ నెలకొంది.ఏడు పదుల వయస్సులోనూ ఏమాత్రం తగ్గట్లేదు సీఎం చంద్రబాబు. కారు, కాన్వాయ్ లేకుండానే వరద ప్రాంతాల్లో ఓ సామన్యుడిలా పర్యటిస్తున్నారు. ప్రతి ఒక్కరిని కాపాడుకుంటాం%% అండగా ఉంటాం అంటూ ముందుకెళ్తున్నారు. డైలీ బ్రేక్ ఫాస్ట్ అవ్వడంతోనే ఫుల్ బిజీ అయిపోతున్నారు.

పరామర్శ, పర్యవేక్షణ అధికార గణాన్ని ముందుకు నడిపిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు

ఏమాత్రం తగ్గట్లేదు ఏపీ సీఎం చంద్రబాబు. బెజవాడలో వరద బాధితులను పరామర్శించడమే కాదు%%సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పదండి ముందుకు అంటూ అధికార గణాన్ని ముందుకు నడిపిస్తున్నారు. ఉక్కు సంకల్పం ఉంటే%% వరద బురద అడ్డం కాదు అంటూ నిరూపిస్తున్నారు. డే 1 నుంచి డే 5 దాకా ఓ యజ్ఞంలా సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ అన్ స్టాపబుల్‌గా సాగిపోతున్నారు.ఉక్కు సంకల్పం ఉండాలే కానీ%%.వరద బురద అడ్డం రావు. వయసు గియసు ఏం చేయలేవు. ఇదే విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి నిరూపించారు. బుడమేరు ధాటికి కుంగిపోయిన బెజవాడకు సాంత్వన చేకూరుస్తున్నారు. లక్షలమంది వరద బాధితులకు నేనున్నా అంటూ భరోసా ఇస్తున్నారు. రేయింబవళ్లు విజయవాడలో పర్యటించడమే కాకుండా, సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. కలెక్టరేట్ లోనే బస చేసి అధికారులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు%%సహాయక చర్యలను వేగవంతం చేయిస్తున్నారు.బెజవాడపై బుడమేరు

ముంపు ప్రాంతాల్లో

ఏరియల్ సర్వే

- **పరిశీలించిన శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్**
- **వారి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల**

టీ మీడియా, సెప్టెంబర్ 6,ఖమ్మం :

భారీ వర్షాలు.. వరదలతో అతలాకుతలం అయిన ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని శుక్రవారం కేంద్ర మంత్రుల బృందం పరిశీలించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజయవాడకు హెలికాప్టర్‌లో వెళ్లి అక్కడి నుంచి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి వరద నష్టంపై ఖమ్మంలో ఏరియల్ సర్వే నిర్వహించారు. మధిర, ఖమ్మంలో ఏరియల్ సర్వే ద్వారా వరద నష్టాలను పరిశీలించారు. అనంతరం పాలేరు చేరుకున్నారు.

భారీ వర్షం.. టెంట్లు, ఫొటో ఎగ్జిబిషన్‌కు అంతరాయం

కాగా, శుక్రవారం మధ్యాహ్నం మరోసారి భారీ వర్షం రావడంతో పాలేరు ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన టెంట్లు, ఫొటో ఎగ్జిబిషన్ కూలిపోయాయి. దీంతో అధికారులు పాలేరు నవోదయ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. అక్కడి వెళ్లిన కేంద్ర మంత్రులు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.. పాలేరులో వరదల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడారు. భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతుల నుంచి పంట నష్ట వివరాలు, అందుతున్న సాయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.. అలాగే మంత్రులు పొంగులేటి, తుమ్మల సైతం వరద ముంపు తీవ్రతను శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వివరించారు.

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న, స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

Regd. No. 100/20

MEDIA

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూత

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

ఉమ్మడి నల్లగొండ జిల్లాకన్నీరుమున్నీరు

టి మీడియా,సెప్టెంబర్ 6,హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జిట్టా.. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలోని ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం(సెప్టెంబర్ 6) ఉదయం ఆయన ఆరోగ్యం మరింత విషమించడంతో కన్నుమూశారు.తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ఆయన పాత్ర కీలకం. ప్రజా సంక్షేమం కోసం నిత్యం పరితపించే నాయకుడు ఆకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోవడం పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు, ఆయన అనుచరులు, అభిమానులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ముఖ్యంగా భువనగిరి నియోజకవర్గలో అనేక గ్రామాలలో ఫ్లోరైడ్ బాధితులను ఆదుకునేందుకు మంచినీటి సరఫరా వాటర్ ఫిల్టర్ ను పెట్టించారు. సొంత ఖర్చుతో గ్రామాల్లో నెలకొల్పిన ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు నేటికి మనుగడలో ఉన్నాయి. జిట్టా బాలకృష్ణారెడ్డి అంత్యక్రియలు భువనగిరి శివారులోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించనున్నట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మాయిపల్లి గ్రామంలో జిట్టా బాలరెడ్డి, రాధమ్మ దంపతులకు 14 డిసెంబర్ 1972న జిట్టా బాలకృష్ణారెడ్డి జన్మించారు. ఆయన 1987లో బీబీనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను పూర్తి చేశారు. 1989లో భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1993లో ఎల్‌బీ నగర్‌లోని డీవీఎం డిగ్రీ, పీజీ కళాశాల గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలంగా వ్యహరించిన ఆయన టీఆర్ఎస్ ఆవిర్భావంతో గులాబీ పార్టీలో చేరారు. పార్టీ అనుబంధ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా కొన్నాళ్ల పాటు పని చేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాలతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్ హఠాన్మరణం తరువాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరారు. అయితే, రాష్ట్ర విభజన సమయంలో ఆ పార్టీకి రాజీనామా చేసి యువ తెలంగాణ పేరుతో కొత్త పార్టీని స్థాపించారు. 2022లో బీజేపీలో చేరి పార్టీ నుంచి సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. ఇటీవలే, 2023 అక్టోబర్ 20న తిరిగి జిట్టా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

దోమలు బాబోయ్ దోమలు

- నివాసంగా డ్రైనేజీలు..
- నిర్లక్ష్య ధోరణిలో అధికారులు..

టీ మీడియా, సెప్టెంబర్ 6, మహానంది:

మహానంది మండల పరిధిలోని పరిసర గ్రామాల్లో దోమల విజృంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకో లేకపోతున్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని విడి,దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.మహానంది మండలంలో గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు, దోమల స్వైరా విహారం ఎక్కువైందని, గ్రామాల్లో దోమల బెడద పోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.ఉదయం, రాత్రి జనానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ఆపై వీధివీధిలోనూ దోమలు రయ్ రయ్ మంటూ స్వైర్య విహారం చేస్తూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి. జనం నానా అవస్థలు పడుతున్నా, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. గ్రామాల్లోని డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ ఉండి, దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలువెంటాడుతున్నాయి. దీంతో పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది.గత వారం రోజులుగా, మండలంలోని గ్రామాల్లో, ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు.భయానికి సాయంత్రం 6 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు. నివాసంలో దోమల నియంత్రణ మందులు ఎన్ని వాడుతున్నా, ఫలితాలు కనిపించడం లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, దోమలు వాటిని ఆవాసంగా చేసుకొని, ప్రజలు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దోమలు విజృంభిస్తుండడంతో డ్రైనేజీ కాలువల వద్ద పిచికారీ, ఫాగింగ్ చేసి.. దోమలను అరికట్టాలని, సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు విపరీతంగా వస్తున్నా యని సాయంత్రం వేళలలో ఫాగింగ్ చేయాలని,అధికారులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.వర్షాలు కురుస్తుండడంతో, నీటి నిల్వలు పెరిగిపోతున్నాయి. డ్రైనేజీ లు ఇంటి పరిసరాల్లో, ఉన్న గుంతలలో నీరు నిలువ ఉండడంతో, అక్కడ ఆవాసాలు ఏర్పాటు చేసుకొని, వృద్ధి చెందుతున్నాయి. వర్షాలకు పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా మారుతుంది. మురికి కాలువలు గుంతలు నీటి నిలువలు కేంద్రాలు, దోమల ఉత్పత్తికి నిలయాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.పగలు రాత్రి అని తేడా లేకుండా జలగల్లాగా పట్టిపీడిస్తున్నాయి. పలు కాలనీల్లో ప్రజలకు కంటిమీద కునుకు కరువైంది. దోమల నివారణకు ప్రతి ఇళ్లల్లో కాయిల్స్, లిక్విడ్ సీసాల వినియోగానికి వందల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అయినా దోమల బెడద పోవడం లేదు.అసలే వర్షాకాలం, అపరిశుభ్రత ఆపై చీకటి పడితే చాలు ,ఏ వార్డుకి వెళ్ళినా దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న, మండల అధికారులు మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదు అని చర్చించుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, అన్ని గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంతంగా చవితి ఉత్సవాలను జరుపుకోవాలి

- ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 6, మహానంది :

ప్రజలందరూ గ్రామాల్లో ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది పోలీస్ స్టేషన్లో గణేష్ కమిటీ సభ్యులు, నాయకులు, వినాయక మండప దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహానంది మండలంలో జరగనున్న వినాయక చవితి పర్వదిన సందర్భంగా, జరిగే కార్యక్రమాల్లో డీ జే లకు అనుమతి లేదన్నారు. మండప నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు, అందరూ సహకరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే.. చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఉత్సవాలు నిర్వహించాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల్లో అర్లలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వినాయక మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, మండప నిర్వహకులదే పూర్తి బాధ్యత వహించాలన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యతలను నిర్వాహకులు తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో,హోటల్లో మద్యం సేవిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. వినాయక విగ్రహం ఊరేగింపు వద్ద మద్యం తాగి ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు చేయకూడదన్నారు..ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, సల్లబోతుల మల్లికార్జున, మిద్దె శివ, మాజీ ఎంపిటిసి నాగరాజు, రామచంద్రుడు, గణేష్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ మాఫియా పై సీఎంకు బహిరంగ లేఖ

- వ్యవస్థను నాశనం చేస్తున్న దళారి అసోసియేషన్
- తెలంగాణ ఫార్మసిస్టు అనుబంధ సంఘాల జేఏసీ

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టకపోతే అమాయకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలంగాణ ఫార్మసిస్ట్ అనుబంధ సంఘాల జెఎసి నాయకులు వాకిట అశోక్ కుమార్ , కన్నెబోయిన శ్రీనివాస్, బాలరాజ్, ,సత్యనారాయణ గౌడ్ ,డాక్టర్ శివకుమార్ తేజావత్ సీతారాంబాబు, కురుమ శంకర్, ప్రొఫెసర్ గంప విజయకుమార్ , అలీమ్ ఆదర్శ్ ,లక్ష్మీనారాయణ లు ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా మెడికల్ షాపు ల వ్యాపారాన్ని కొనసాగిస్తున్న వారు బహిరంగ ఆర్థిక నేరాలకు పాల్పడుతూ ప్రజల ఆరోగ్యాలతో చలగాటమాడుతున్నప్పటికీని ప్రభుత్వం గానీ సంబంధిత అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో పరిస్థితి చేజారిపోయింది. ఫలితంగా మొత్తం ఫార్మాసి వ్యవస్థ భ్రష్టు పట్టింది. తెలంగాణ రాష్ట్రం లో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆ ప్రభుత్వంలో బడా బాబులను అంటగాగిన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ దళారులు అంట కాగి దోపిడీకి తెగబడడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదము ఏర్పడింది . డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ , ఫార్మసీ యాక్ట్ అమలు అమలు చేసే బాధ్యతను ప్రభుత్వము డ్రగ్స్ అధికారులు పూర్తిగా విస్మరించడంతో ఎక్కడ చూసినా మెడికల్ షాపులలో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే విచ్చలవిడిగా స్టిరాయిడ్స్ మత్తుమందులు యాంటీబయాటిక్స్ విక్రయిస్తున్నారు. వాస్తవానికి ఫార్మసిస్ట్ అందుబాటులో ఉండి మందులు డిస్పెన్స్ చేయాలి ,కానీ ఇక్కడ 90 శాతం మెడికల్ షాపులలో ఎందుకు విరుద్ధంగా కొంతమంది ఫార్మసిస్టుల సర్టిఫికెట్లు ఆద్దెలకు తీసుకొని వ్యాపారస్తులే దుకాణాలు నడిపిస్తున్నారు. ఈ వ్యవహారంపై గతంలో ఫార్మసి కౌన్సిల్ కు డ్రగ్స్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు లేకపోవడంతో మెడికల్ మాఫియా మరింత రెచ్చిపోతుంది. ఒక ప్రక్క ఫార్మసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉండడం మరో పక్క మందుల షాపులలో ఫార్మసిస్టులు లేకుండానే మందులు షాపుల నిర్వహణ కోసం అధికారులు లైసెన్సులు జారీ చేయడం తనిఖీలు అసలు చేపట్టకపోవడం కేసులు కూడా నమోదు చేయకపోవడం పలు కారణాలను చూస్తే డ్రగ్స్ అధికారులే మెడికల్ మాఫియాని పెంచి పోషిస్తు పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలరు తెరలేపారని తెలుస్తుంది అమాయకుల నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని మందుల షాపు రిటైల్ కౌంటర్లలో ఇష్టం వచ్చినట్లు మందులు విక్రయించడం ద్వారా వారు అనేక రోగాల బారిన పడి చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

మనం ప్రభుత్వ ఆసుపత్రిలో చూస్తే డయాలసిస్ కేసులు లెక్కలేనన్ని నమోదు అవుతున్నాయి, కిడ్నీ ఫెయిల్యూర్స్ లివర్ సంబంధిత ,గుండె సంబంధిత వ్యాధులతో చనిపోతున్నారు. మెడికల్ షాప్ కౌంటర్లలో యాంటీబయాటిక్స్ మత్తుమందులు విక్రయించే నాన్ క్వాలిఫైడ్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. నాసిరకం మందులు ప్రజలకు అంటగట్టిన దళారులపై కఠిన చర్యలు చేపట్టాలి. ప్రజాల పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం సంతోషించదగ్గ విషయం .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల కొంతమేరకు ఆశలు చిగురుస్తున్నాయి. మెడికల్ రంగంలో దలార్ల ఆటలు కట్టించి ముఖ్యంగా ఫార్మసిస్టు వ్యవస్థను నాశనం చేస్తున్న వారిపై ఏసీబీ అధికారుల ద్వారా దాడులు చేయించి డ్రగ్స్ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత చేపట్టిన చేపట్టిన హైడ్రా ప్రాజెక్ట్ ప్రజల్లో మంచి పేరు తీసుకొచ్చింది. కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను రక్షించడంతోపాటు చెరువులు కుంటలు కాలువలు నాళాలు అన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడే ప్రయత్నం జరుగుతుంది. ఇదే స్ఫూర్తితో మెడికల్ రంగంపై కూడా ముఖ్యమంత్రి స్పందించి హైడ్రా తరహాలో ఒక ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టి ఏళ్ల తరబడి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న మెడికల్ మాఫియాను బుడం నుంచి తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మేరకు సమర్థవంతమైన ఐఏఎస్ అధికారిని ప్రత్యేక హోదాలో నియమించాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రికి సమర్పించిన బహిరంగ లేఖలో ఆయనతోపాటు ఆరోగ్యశాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హెల్త్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎస్పీలకు వినతి పత్రాలు సమర్పించనట్లు తెలంగాణ ఫార్మసిస్టు అనుబంధ సంఘాల జేఏసీ నాయకులు తెలియజేశారు.

స్పెషల్ డ్రైవ్‌లో కౌన్సిలర్

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి మున్సిపల్ పరిధిలోని కేడిఆర్ 32వ వార్డులో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఇండ్ల ముందర నీటి నిల్వ ఉండడం వల్ల దోమలు ఏర్పడి వ్యాధులు వస్తాయని ప్రజలకు తెలియజేస్తూ బ్లీచింగ్ పౌడర్ బైటాక్ మందును మున్సిపల్ సిబ్బందితో పని చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, ఆర్పి లక్ష్మి, ఆశా కార్యకర్త మాధవి, వార్డు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

మండపాల విద్యుత్ సరఫరాకు అనుమతి తప్పనిసరి

టీ మీడియా, సెప్టెంబర్ 6, మహానంది:

వినాయక చవితి పర్వదిన సందర్భంగా వినాయక మండపాలకు ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణలకు విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవ కేంద్రాల ద్వారా రూ.1100 రూపాయలు చలానా రూపంలో చెల్లించి, రసీదులు సంబంధిత విద్యుత్ శాఖ కార్యాలయాల్లో అందజేస్తే, అనుమతులు మంజూరు చేస్తామన్నారు. వినాయక మండపాల్లో విద్యుత్ వైర్లు జాయింట్లు,లేకుండా జాగ్రత్తలు వహించాలని, ఏవైనా సంఘటనలు జరుగుతే అందుకు సంబంధించి ఆ వినాయక మండపం నిర్వాహకుల పైన, చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

టీ మీడియా ,సెప్టెంబర్ 6, పటాన్‌చెరు :

పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ వద్ద గురువారం ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. 6వ సంవత్సరం ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుంది అని అలాగే, ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను ఉపయోగించడం తగ్గించి, మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అని ప్రిథ్వీరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య మాజీ వార్డ్ మెంబర్ ఆనంతయ్య సంతోష్, వాసు, ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, ఎం డి ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైడే ఫ్రైడే కార్యక్రమములో పాల్గొన్న శ్రీధర్

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులో మాజీ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్ ఆధ్వర్యములో రాజీవ్ గృహకల్ప,ఎస్.టి.ఎస్సి హాస్టల్స్ సందర్శించి పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటి నిల్వలు ఉంచరాదని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాకిటి శ్రీధర్ దగ్గర వుండి డ్రైనేజీలు,చెత్తా చెదారం ఎత్తి వేయించి డెంగ్యూ వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, సూపర్వైజర్ సత్యమ్మ, నిర్మల, సిస్టర్, ఆశా శ్యామల, స్పెషల్ ఆఫీసర్ ముజ్జు, రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి డిమాండ్

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పడావు పెడతారా ?తొమ్మిది నెలలుగా నిలిచిపోయిన పనులుపాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ సీఎంగా ఉన్నా 9 నెలలలో ఒక్కసారి కూడా ఇటువైపు కన్నెత్తి చూడలేదు.సాగునీటి శాఖా మంత్రి ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదు.ఈ ఏడాది జూరాలకు భారీ వరదఅత్యధికంగా 3.88 లక్షల ఇన్ ఫ్లో 50 రోజులలో 732 టీఎంసీల వరదఇక్కడ వడిసి పట్టింది. 22 టీఎంసీలు మాత్రమే శ్రీశైలం, సాగర్ తర్వాత మిగతావన్నీ సముద్రం పాలు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్వకుర్తి ఎత్తిపోతల కింద నిర్మించాల్సినరిజర్వాయర్లను ఉద్దేశ పూర్వకంగా పక్కన పెట్టారు.3.50 లక్షల ఆయకట్టుకు కేవలం 3.90 టీఎంసీల ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లి రిజర్వాయర్లను మాత్రమే నిర్మించారు .. అప్పటికే ఉన్న సింగోటం చెరువును దీనికోసం వినియోగిస్తున్నారు.అప్పట్లోనే రిజర్వాయర్లు నిర్మించి ఉంటే భారీ వరదలు వచ్చిన ఇలాంటి సమయంలో నీళ్లు నింపుకునే అవకాశం ఉండేది.కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కింద నార్లాపూర్ 8.51, ఏదుల 6.55, వట్టెం 16.74, కరివెన 15.34, ఉదండాపూర్ 16.03 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను రికార్డు సమయంలో కోర్టు కేసులు, ఏపీ కుట్రలు, కాంగ్రెస్ కుట్రలను చేధించి నిర్మించారు.ఎన్నికలకు ముందే నార్లాపూర్ లో ఒక పంపును కూడా ప్రారంభించారు.గత 9 నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని మిగిలిపోయిన అరకొర పనులు పూర్తి చేసి ఉంటే ఈ ఏడాది వట్టెం రిజర్వాయర్ వరకు అయినా ఏదుల రిజర్వాయర్ వరకు అయినా నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేది.అధికారం దక్కిన వెంటనే పాత టెండర్లు రద్దు చేసి పాలమూరు రంగారెడ్డిని ఉద్దేశ పూర్వకంగా పక్కన పెట్టారు.ప్రభుత్వ పర్యవేక్షణ లేక వట్టెం పంప్ హౌస్ వరదలకు నీట మునిగింది.వరుణుడి దయ వల్ల ఈ ఏడాది భారీ వర్షాలు వచ్చి చెరువులు, కుంటలు నీట మునిగాయి.కాంగ్రెస్ నిర్లక్ష్యం మూలంగా కృష్ణాలో నీళ్లున్నా రిజర్వాయర్లను నింపుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పెండింగ్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

నీరు నిలువ ఉండకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి, ఘనపూర్ మండలంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గనప సముద్రం రిజర్వాయర్, కర్నెతాండా, గోపాలపేట మండలంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యటించారు.పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి గ్రామంలో వ్యవసాయ రుణమాఫీ కానీ రైతుల నుండి వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ దరఖాస్తు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడిన కలక్టర్ రైతులు ఆందోళన పడవద్దని వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన 25 మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉందని వ్యవసాయ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేయించాలనీ జి.సి.డి. ఒ శుభలక్ష్మీని కలెక్టర్ ఆదేశించారు. ఘనపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయిన నేపథ్యంలో కలక్టర్ విద్యాలయాన్ని సందర్శించారు. డెంగ్యూ నమోదు కావడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలో శుభ్రత చేయించాలని, నిలువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ఎందుకు వస్తాయి అనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు. గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి.గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే చేసిన భూమికి పెగ్మార్కింగ్ పూర్తి చేయాలని , అవార్డు పాస్ చేసి ఇరిగేషన్ అధికారులకు స్థలం అప్పగించాలని సూచించారు. అనంతరం కర్నెతాండ సందర్శించి అక్కడ నీస్తున్న వృద్ధాశ్రమ భవనం, నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ భవనానికి విద్యుత్, దర్వాజలు త్వరగా అమర్చి పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ ను ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, జి.సి.డి. ఒ శుభలక్ష్మి, ఘనపూర్ తహసిల్దార్ పాండు, ఎంపిఓ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం..

- తహశీల్దార్ పి.రమాదేవి..

టీ మీడియా, సెప్టెంబర్ 6, మహానంది:

పర్యావరణ హితం కోసం మట్టి గణనాధులనే పూజిద్దామని తహశీల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు.శుక్రవారం మహానందిలోని ఈశ్వర్ నగర్, పార్వతిపురం కాలనీల్లో తహసిల్దార్ రమాదేవి, ఎస్సై రామ్మోహన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి,గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యుల చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు అందజేశారు. మహానంది డిఆర్ఓ హైమావతి 150 మట్టి వినాయకుని విగ్రహాలను మండలం గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మానవ తప్పిదాలు ప్రకృతి వైపరిత్యాలై, జీవరాసుల మనుగడ ప్రమాదకరంగా, ప్రశ్నార్థకంగా మారుతుందని, సర్వం కాలుష్యమయమై పంచభూతాలు కన్నీరుపెడుతున్నాయని అన్నారు. ఇలాంటి సమయంలో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు . వినాయక చవితి పర్వదినాన హానికర రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను కాకుండా మట్టి ప్రతిమలను పూజిస్తే జలవనరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉల్లి మధు, మండల నాయకులు నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, జనార్దన్ రెడ్డి, కాకర్ల శివ, గద్వాల రామకృష్ణుడు, నాగరాజు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపుకు శాశ్వత పరిష్కారం

- ఓపెన్ డ్రైనేజీల నిర్మాణం
- కాలనీలలో నీలం మధు పర్యటన

టీ మీడియా సెప్టెంబర్ 6 పటాన్చెరువు:

నియోజకవర్గచిట్కుల్ గ్రామ పంచాయతీ పరిధిలో ముంపు కు గురైన పలు కాలనీలను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పరిశీలించారు.శుక్రవారం ఉదయం పటాన్చెరు ఎంపీవో హరిశంకర్ గౌడ్, ఈవో కవిత తో కలిసి రాధమ్మ కాలనీ, నాగార్జున కాలనీ, పార్థసారథి కాలనీలలో పర్యటించారు.హైవే రోడ్ వెంబడి ఉన్న వరద కాలువలు కనుమరు కావడంతో అలుగు నుంచి వచ్చే నీరంత భారీగా ఖాళీ ప్లాట్ లలో రోడ్లపై నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భవిష్యత్తు లో చిట్కుల్ లోని కాలనీలు వరద ముంపు బారిన పడకుండా శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని సూచించారు. అలుగులో నుంచి వచ్చే వరద నీరు నక్క వాగులోకి చేరేలా ఓపెన్ డ్రైనేజీ నిర్మించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నీటి సమస్య పరిష్కారానికి డీపీఆర్ మరియు ప్రతిపాదనలు రూపొందించి పంపితే ప్రభుత్వం నుంచి నిధులు రప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ సమస్య భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా ఉండడానికి కావలసిన అన్ని జాగ్రత్తలు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు.

పిఎం జన్మన్ కార్యక్రమం

టీ మీడియా, సెప్టెంబర్ 6 ,పెద్ద దోర్నాల :

దోర్నాల మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బోడే నాయక్ తండా, బ్రహ్మంగారి గుడి కాలనీ, తూర్పు బొమ్మలాపురం చెంచుగూడెం, గండి వీరయ్య చెంచు కాలనీ గూడెం ల నందు పీఎం జన్మన్ కార్యక్రమంనకు మండల నోడల్ ఆఫీసర్ మండల పరిషత్ అధికారి ఎం నాసర్ రెడ్డి .ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథి డిటిడబ్ల్యుఓ జగన్నాధ రావు మాట్లాడుతూ .పీఎం జన్మన్ లో భాగంగా గిరిజనులకు 11 రకాలు అయినటువంట

దోమలపై సమరం

టీ మీడియా ,సెప్టెంబర్ 6, పెద్దదోర్నాల :

దోర్నాల మండలంలోని వరుసగా కురుస్తున్న వర్షాలతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ఇక్కడ, అక్కడ అనే తేడా లేకుండా సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, చలి జ్వరాలు పంజా విసురుతున్నాయి. దీంతో చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. ఎం యగ్నిక్. ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల అపార్ట్మెంట్ పరిసర ప్రాంతాలలో దోమల అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ మరియు ఆ బెట్ ఆయిల్ ను వేయడం జరిగినది. ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ యగ్నిక్. ప్రజలకు వివరిస్తూ వాతావరణం మార్పు వలన అంటూ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్నది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిచల్లార్చిన నీటిని త్రాగవలెను.మరోవైపు సీజనల్ వ్యాధులకు కారణమైన దోమలను నియంత్రిస్తే వ్యాధులు తగ్గిపోతాయనే అభిప్రాయంతో దోమల నివారణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించాము..ఇళ్ల మధ్యన, ఖాళీ స్థలాల్లో నిలిచిన వరద నీటితోపాటు మురుగునీరు లేకుండా చేసుకోవాలని. అన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్. యన్. పి. సూర్య కుమారి. సబ్ యూనిట్ అధికారి. సి.హెచ్ .రమేష్ బాబు. అయిపోయింది. యం. యల్. హెచ్. పి. యన్. సౌజన్య. హెల్త్ అసిస్టెంట్ ఏ . భరత్ భూషణ్. ఏ.ఎన్.ఎం. కే . నాగలక్ష్మి. ఆశా కార్యకర్తలు. వై రాణి. పి రాణమ్మ. కె.పి బాలనాగమ్మ. కె ప్రవీణ్య లు తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన మాజీ మంత్రి

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

రేవల్లి మండల కేంద్రంలో గ్రామ కార్యదర్శి తప్పెట.పరుశురాం తండ్రి కోటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కోటయ్య పార్థివ దేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.నిరంజన్ రెడ్డి వెంట మాజీ ఎం.పి.పి సేనాపతి, మాజీ జెడ్పీటీసీ భీమన్న, వైస్ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి, కురుమతి రెడ్డి,సురేష్ తదితరులు ఉన్నారు.

వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు వితరణ

టీ మీడియా, సెప్టెంబర్ 6, వనపర్తి బ్యూరో :

వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పర్యావరణం ను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక ప్రతిమలను కమాన్ చౌరస్తా వాసవి క్లబ్ వనిత క్లబ్ తరఫున 300 మట్టి విగ్రహాలు పంచడం జరిగింది. ప్రతి ఒక్కరూ పర్యావరణం కాపాడాలని అధ్యక్షుడు నవీన్ కోరారు.ఈ విధంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు నవీన్ కుమార్, దాచ శివ ,రామకృష్ణ. భాస్కర్, సాయినాథ్, వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు దివ్యశ్రీ , సువర్ణ, ప్రణీత , మంజుల, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలు

టీ మీడియా ,సెప్టెంబర్ 6 ,చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి చౌరస్తా లో మంత్రి జూపల్లి కృష్ణారావు, తనయుడు జూపల్లి అరుణ్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి చౌరస్తా లో కేక్ కటింగ్ చేశారు. ఈ వేడుక సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతానికి బహుప్యత్తు నాయకుడు జూపల్లి అరుణ్, అని అన్నారు.రత్నగిరి పౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువత కు ఉపాధి మార్గాలను చూపిస్తూ ముందుకెళ్తున్న ఆత్మీయ నేస్తం జూపల్లి అరుణ్, అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఉమ్మడి విపనగండ్ల మాజీ జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, కోప్పునూర్ మాజీ సర్పంచ్ బిచుపల్లి యాదవ్,చిన్నంబావి మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇదన్న యాదవ్, మండల యువ నాయకులు తేజ రెడ్డి, వడ్డేమాన్ బిచ్చన్న, గూడెం సుధాకర్, గంగరీ శ్రీను, జగదీష్, తదితరులు, పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ కి గ్యాస్ స్టౌవ్ బహుకరణ

టీ మీడియా ,సెప్టెంబర్ 6, చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రంలో రత్నగిరి కాలనీ లో అంగన్వాడి సెంటర్ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల అంగన్వాడి ఆయాను కేటాయించడంతో విద్యార్థులకు వంట కొరకు గ్యాస్ స్టవ్ ను మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ల శ్రీనివాస్ అందజేశారు. గత ఐదేళ్ల క్రితం నూతనంగా ఏర్పడిన గ్రామం కావడంతో నూతన అంగన్వాడి సెంటర్ మంజూరు కావడం జరిగిందని అందులో చదువుకునే విద్యార్థులకు అంగన్వాడీ టీచర్ ఒక్కరే కొనసాగుతూ ఉండడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు వంట, వారి సంరక్షణకు అంగన్వాడి ఆయను అధికారులు కేటాయించడంతో విద్యార్థులకు సమస్య తీరిందని, వంట కొరకు నూతన గ్యాస్ స్టవ్ ను అందించడం జరిగిందని పెరుమాళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు.చిన్నంబావి గ్రామానికి ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు గత సంవత్సరం క్రితం డీఈవో, ఎంఈఓ లకు వినతి పత్రం అందజేశామని ప్రస్తుత రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, దృష్టికి తీసుకెళ్లి ప్రాథమిక పాఠశాల మంజూరుకు కృషిచేస్తామనిఆయనతెలియజేశారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల, అంగన్వాడి ఆయా, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేసిన ఎంపి, ఎమ్మెల్యే

టీ మీడియా, సెప్టెంబర్ 6, రామకృష్ణాపూర్:

క్యాతాన పల్లి మున్సిపాలిటీ అమ్మ గార్డెన్ లో శుక్రవారం 41 కోట్ల రూపాయలతో అమృత్ 2.0 పథకం లో భాగంగా నూతనంగా నిర్మించబోయే వాటర్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,ఎంపి గడ్డం వంశి క్రిష్ణ,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ ఇంటింటికి త్రాగు నీరు అందించేందుకు అమృత్ పథకంలో5 వేల ఇండ్లకు నీటి కనెక్షన్లు ఇస్తున్నాము.నిమిషానికి 20 లీటర్ల త్రాగు నీటిని పంపింగ్ చేసే వ్యవస్థ అమృత్ పథకం లో ఉంది.ప్రతి ఒక్క నిర్మాణం,ఇండ్లు పర్మిషన్లు సక్రమంగా ఉంటేనే ఇండ్ల నిర్మాణానికి,డ్రైనేజ్,రోడ్లు లేకపోతే అధికారులు పర్మిషన్ ఇవ్వొద్దు.గత ప్రభుత్వం స్కీమ్ ల పేరుతో వేల కోట్ల స్కాం లు చేసింది.క్యాతన్ పల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పదేళ్లుగా గత ప్రభుత్వం పూర్తి చేయలేదు అప్పటి ఎంపీగా ఉన్న వివేక్ వెంకటస్వామి ఫ్లైఓవర్ బ్రిడ్జికి నిధులు మంజూరు చేశారు.రానున్న నాలుగు ఐదు నెలల్లో బ్రిడ్జి పనులు పూర్తి చేసి ఫ్లై ఓవర్ ను అందుబాటులోకి తీసుకువస్తాం.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,ఎమ్మార్వో సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ,చైర్మన్ జంగం కళ,వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ పారేపల్లి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, రఘునాథరెడ్డి,గోపు రాజం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తితో గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలి

టీ మీడియా,సెప్టెంబర్ 6,

గోదావరిఖని ప్రతినిధి:

గోదావరిఖని పట్టణ పరిధి శారదానగర్ లోని విశ్వహిందూ పరిషత్ భవనంలో అర్చక పురోహితులు సంఘం, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు సమావేశంశుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పురోహితుల సంఘం అధ్యక్షులు ఓజ్జల వెంకటేశ్వర శర్మ, విశ్వహిందూ పరిషత్ అయోధ్య రవీందర్ మాట్లాడుతూ ఆదిదేవుడు గణపతి మహాదేవునికి మాలాధారణ యువత ప్రారంభించాలని, మాల వేసుకుని భక్తి భావనతో మంచి ఆలోచనతో ప్రతిరోజు 108 సార్లు ఓం గం గణపతియే నమః అన్న శ్లోకాన్ని పట్టిస్తే తప్పకుండా తమ యొక్క కోరికలు తీరుతాయని అన్నారు. సమాజానికి మంచిని అందించాలని అర్చక పురోహిత సంఘం తెలిపారు. మన ఇంట్లో దైవపీఠంగా భావించి ఆ ప్రాంతంలోని భక్తులందరి ఏకం చేస్తూ దేశభక్తి దైవభక్తిని మండపాలలో ప్రతిరోజు నేర్పించాలని సమాజానికి పిలుపునిచ్చారు. అలాగే ప్రతి మండపంలో భారతమాత చిత్రపటం బాలగంగాధర్ తిలక్ చిత్రపటం ఏర్పాటు చేసి అర్చక పురోహితులు ఇచ్చిన సమాచారంతో అర్చక పురోహితుల విధివిధానాలతో పూజలు జరుపుకోవాలని, మొదటి నుండి చివరి వరకు భక్తి భావనతో మెలగాలని హిందూ సమాజాన్ని సంఘటన చేయడానికి స్వతంత్రం సంగ్రామం నుండి గణపతి ఉత్సవాలు ఈ దేశాన్ని కాపాడుతున్నాయని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంపత్ యాదవ్ శశివర్ధరచార్యులు వామన శర్మ, చంద్రశేఖర శర్మ సీతారామచర్య పట్ల శ్రీకాంత్ శర్మ, సంతోష్ శర్మ, రాజనరేష్ శర్మ సురేందర్, వెంకటస్వామి, సంపత్, జలంధర్, రాజు, అంజయ్య తదితరు పాల్గొన్నారు.

నేత్రదానం

టీ మీడియా, సెప్టెంబర్ 6, గోదావరిఖని ప్రతినిధి:

గోదావరిఖని పట్టణం లోని రాంనగర్ కు చెందిన దాసరి ఉపేందర్(42) అనే అడ్వకేట్ గురువారం ఇంట్లో గుండెపోటుతో మృతి చెందాడు. శుక్రవారం కుటుంబ సభ్యుల అంగీకారంతో మృతుని నేత్రాలను సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా సలహాదారులు దేవి లక్ష్మీనర్సయ్య, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో సేకరించి హైదరాబాద్ తరలించారు. తాను మరణించినా.. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి, మృతుని తల్లి భూదేవి, భార్య శివజ్యోతి, కొడుకులు విగ్నేష్, మణికంత, అన్న సురేష్, అక్క గితాదేవి కుటుంబ సభ్యులు ఉపేందర్ నేత్రాలను దానం చేసి ఆయన కళ్ళను సజీవంగా ఉంచారు. దుఃఖంలో కూడా ఉపేందర్ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు, పలువురికి స్ఫూర్తిగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్.వాసు, దేవారెడ్డి, కవిత అనంతరాములు, చందు, రఘుపతి రెడ్డి, బోళ్ల చంద్రశేఖర్, రామన్న తోపాటు రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.మల్లికార్జున్, ఎల్లప్ప, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవి శ్రవంతి, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, అడ్వకేట్లు సీహెచ్.శైలజ, పెద్దెల్లి ప్రకాష్, నాయకులు రమేష్ తదితరులు అభినందించారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ ద్వారా అభినందన పత్రాన్ని అందజేశారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం

టీ మీడియా, సెప్టెంబర్ 6,జిన్నారం:

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రం జి. వెంకటేశం గౌడ్ జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.మండలం నిర్వహించినటువంటి అనేక యువజన కార్యక్రమాలకు హాజరై అనేక యువజన కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగింది, మెదక్ జిల్లాలో సంగారెడ్డి కేంద్రంగా యువజన సంఘాల సమితి ద్వారా అనేక యువజన కార్యక్రమాలను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాకు గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకురావడంలో నా వెన్న అంటూ ఉంటూ అనేక విజయాలకు సహకరించడం జరిగింది, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

యాదవ సంఘ నాయకుల పరామర్శ

టీ మీడియా ,సెప్టెంబర్ 6,ఎండపల్లి :

మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ విప్ సహాయకుడు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన కార్యదర్శి ఎలుక రాజు యాదవ్ తండ్రి ఎలుక భీమయ్య ఇటీవల అనారోగ్యానికి గురై న విషయం తెలుసుకొని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పరామర్శించి,ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్, ధర్మారం మండల గొర్రెల కాపర్ల సంఘాల ఫోరం అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్, పెద్దపల్లి జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, కటికనపల్లి సొసైటీ అధ్యక్షులు ఆవుల మహేష్ యాదవ్, గ్రామ యాదవ సంఘం నాయకులు అల్లె శ్రీనివాస్, ఆల్లె తిరుపతి, ఎలుక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీ మీడియా జర్నలిజం విభాగం

మీరు ఉత్తమ జర్నలిస్ట్‌గా తయారవ్వాలి అనుకొన్నరా....
ఇంకెందుకు వెంటనే సంప్రదించండి
టీ మీడియా జర్నలిజం శిక్షణ కేంద్రం
ఈ సెల్ 8919710365 కి
జర్నలిజం అని మెసేజ్ చేయండి చాలు

నోట్ : ఎటువంటి ఉచిత సేవలు లేవు

MEDIA

- సమాచారం సేకరణ
- వార్తా రచన
- న్యూస్ ఎడిటింగ్
- మీడియాలో మార్కెటింగ్
- న్యూస్ ఫోటో ఎడిటింగ్

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
MEDIA
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook